10 YEAR ANNIVERSARY 2014 - 2024


# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం 20 డిసెంబర్ 2024 పేజీలు 8

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 19:** బాచుపల్లి కోమటికుంట చెరువులో వాసవి కన్‌స్ట్రక్షన్ అక్రమ నిర్మాణాలపై చర్యలకై హైకోర్టులో ఆకుల సతీష్ రిట్ పిటిషన్.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కోమటికుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో వాసవి కన్‌స్ట్రక్షన్‌కి చెందిన 8,9 బ్లాక్‌ల నిర్మాణం జరిగిందని గతంలోనే ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడమే గాక, జాయింట్ సర్వే రిపోర్ట్‌తో స్పష్టంగా పేర్కొంటూ..! గతంలోనే హైకోర్టులో వేసిన పిల్‌తో హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును, హెచ్‌ఎండిఏ సరైన నిర్ణయం తీసుకోకపో వడం పలు విమర్శలకు దారితీసింది..! కోమటికుంట చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో వాసవి నిర్మాణ సంస్థకి 8, 9 బ్లాక్‌లో నిర్మాణం కోసం ఎన్‌ఓసిని ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని..! చెరువులో అక్రమ నిర్మాణాలను గుర్తించడానికి జాయింట్ సర్వే చేయాలని, ప్రభుత్వ చెరువులో ఎఫ్.టి.ఎల్ ల్యాండ్ బదులాయించే అధికారం, ఏ శాఖలకు చెందిన అధికారులకు లేదని, కొమటికుంట చెరువులో అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించి, చెరువులు కాపాడాలని ఆకుల సతీష్ డిమాండ్ సవాల్ చేస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇతర సంబంధిత అధికారులను పార్టీ చేస్తూ తెలంగాణ హైకోర్టులో ఆకుల సతీష్ రిట్ పిటిషన్ (WP 35954/2024) దాఖలు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు..

గురువారం హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసిన కేసు డీటైల్స్..



CASE DETAILS

| PRIMARY DETAILS | | | |
|---|---|---|---|
| Main Number | WP 35954/2024 | SR Number | WPSR 51304/2024 |
| CNR No. | HBHC010699122024 | | |
| Petitioner | Mr. Akula Satish | Respondent | The State of Telangana, |
| Petitioner Advocate | KAMBALAPALLI SRAVAN KUMAR REDDY | Respondent Advocate | GP FOR REVENUE |
| Case Category | NON-SERVICE | District | MEDCHAL-MALKAJGIRI |
| Filing Date | 19/12/2024 | Registration Date | 19/12/2024 |
| Listing Date | - | Case Status | PENDING |
| Purpose | ADMISSION (REVENUE) | | |
| Hon'ble Judges | The Honourable Sri Justice C.V. BHASKAR REDDY | | |
| Category | | | |
| Category | WP | Sub Category | REVENUE |
| Sub Sub Category | SURVEY SETTLEMENT & LAND RECORDS | | |

IA DETAILS

| IA Number | Filing Date | Advocate Name | Misc.Paper Type | Status | Prayer | Order Date | Order |
|---|---|---|---|---|---|---|---|
| IA 2/2024 | 19/12/2024 | KAMBALAPALLI SRAVAN KUMAR REDDY | Direction Petition | Pending | IA PRAYER | - | |
| IA 1/2024 | 19/12/2024 | KAMBALAPALLI SRAVAN KUMAR REDDY | Direction Petition | Pending | IA PRAYER | - | |

USR Details

| USR Number | Advocate Name | USR Type | USR Filing Date | Remarks |
|---|---|---|---|---|

CONNECTED MATTERS

Connected Case Number

VAKALATH

| Advocate Code | Advocate Name | P/R No. | Remarks |
|---|---|---|---|

TRIAL COURT DETAILS

PRAYER

to issue a writ order or direction more particularly one in the nature of Writ of Mandamus to the Respondent 1 to 11 directing A To set aside the survey dated 02112023 and Subsequent letter vide Lr N6 LP/1823/2023 dated 21122023 as illegal malafide arbitrary and unconstitutional B To set aside the revised FTL Map dated 06082024 as illegal malafide arbitrary and unconstitutional C To declare action of official respondents in accepting patta land of unofficial respondent against the FTL/buffer area of Komati kunta under the guise of revised FTL map as illegal malafide arbitrary and unconstitutional Under Art 14 21 and 300A of the constitution of India and against the natural law of justice and completely in violation of principles of natural justice and pass

- చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో 8, 9, బ్లాక్‌లు ఉన్నట్లు ఇరిగేషన్ మున్సిపల్ గతంలో కేసులు..
- సదరు జాయింట్ సర్వే నివేదికతో స్పష్టతను ఇస్తూ హైకోర్టులో పిల్ ఆధారంగా తీర్పు..
- ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై హెచ్‌ఎండిఏ సరైన నిర్ణయం తీసుకోకపోవడంపై సతీష్ రిట్..
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత అధికారులను పార్టీచేస్తూ హైకోర్టులో రిట్‌పిటిషన్..
- అక్రమ నిర్మాణాలు తొలగించి కోమటికుంట చెరువును కాపాడాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి..

# కోమటికుంట చెరువులో... వాసవి కన్‌స్ట్రక్షన్ బ్లాక్‌లు..!!



హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసిన ఆకుల సతీష్..

## అక్రమ హైరైజ్ టవర్‌లపై చర్యలకు హైకోర్టులో ఆకుల సతీష్ రిట్ పిటిషన్..



కోమటికుంట చెరువులో వాసవి కన్‌స్ట్రక్షన్ హైరైజ్ టవర్‌లు..

## విఎన్ఆర్ విద్యాసంస్థల ఆధీనంలో.. సీలింగ్ భూములు..

### రికార్డుల్లో 36 ఎకరాలు.. ఆక్రమణలో 50 ఎకరాలు.. 2015లో నోటీసులు.. చర్యలేవి..?



- విఎన్ఆర్ కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని ఆకుల సతీష్ ఫిర్యాదు..
- గత మూడేళ్ళుగా ప్రభుత్వ భూమి పరిరక్షణకు పోరాటం.. స్పందించని రెవెన్యూ యంత్రాంగం..
- గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకోకుండా అడ్డుకున్నారు..
- ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా.. సర్వేతో ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం పరచుకోవాలి..
- బాచుపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..
- సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమిని ఆక్రమించి 01-36 ఎకారలు కబ్జాపై..
- 2017లోనే ఆక్రమిత స్థలం అప్పగించాలని విఎన్ఆర్ విద్యాసంస్థలకు కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో నోటీసు..
- కార్పోరేట్ విద్యాసంస్థలకు, ప్రభుత్వ స్థలాలు ధారాదత్తం చేస్తున్న రెవెన్యూ యంత్రాంగం..

-2లో

### అమరులపై చరిత్ర నిర్లక్ష్య ధోరణి కనబరుస్తోంది..

## బుక్ ఫెయిర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:అమరులపై చరిత్ర నిర్లక్ష్య ధోరణి కనబరుస్తోందని, ఎక్కడ అధిపత్యం, దోపిడీ ఉంటుందో దానిపై తిరగబడే స్వభావమే తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలా చెప్పేలా చేసింది పుస్తకాలు మాత్రమేనని అన్నారు. హైదరాబాద్ లోని కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో డిసెంబర్ 19 నుంచి 29 వరకు నిర్వహించనున్న 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్లతో కలిస

-3 లో







బాచుపల్లి రెవెన్యూ అధికారులకి ఫిర్యాదు..

# విఎన్ఆర్ విద్యాసంస్థల ఆధీనంలో...

# సీలింగ్ భూములు

## రికార్డుల్లో 36 ఎకరాలు.. ఆక్రమణలో 50 ఎకరాలు.. 2015లో నోటీసులు.. చర్యలేవి..?

- విఎన్ఆర్ కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని ఆకుల సతీష్ ఫిర్యాదు..
- గత మూడేళ్ళుగా ప్రభుత్వ భూమి పరిరక్షణకు పోరాటం.. స్పందించని రెవెన్యూ యంత్రాంగం..
- గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకోకుండా అడ్డుకున్నారు..
- ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా.. సర్వేతో ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం పరచుకోవాలి..
- బాచుపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..
- సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమిని ఆక్రమించి 01-36 ఎకారలు కబ్జాపై..
- 2017లోనే ఆక్రమిత స్థలం అప్పగించాలని విఎన్ఆర్ విద్యాసంస్థలకు కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో నోటీసు..
- కార్పోరేట్ విద్యాసంస్థలకు, ప్రభుత్వ స్థలాలు ధారాదత్తం చేస్తున్న రెవెన్యూ యంత్రాంగం..

---

సర్వే నెంబర్ 186 లోని 01-36 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని తక్షణమే, ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో విఎన్ఆర్ విద్యా సంస్థకి నోటీసులు జారీచేశారని ఆకుల సతీష్ పేర్కొన్నారు.. అయినప్పటికీ నేటికీ సదరు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోలేదు, కనీసం కేసులు కూడా నమోదు చేయలేదని సతీష్ ఆరోపించారు..

రెవెన్యూ రికార్డుల ప్రకారం విఎన్ఆర్ విద్యాసంస్థలకు 38-11 ఎకరాలు మాత్రమే.. కానీ భౌతికంగా విఎన్ఆర్ ఆధీనంలో ఉన్నది 50-00 ఎకరాలు ఎక్కడివి..? అదనంగా ఉన్న 14-00 ఎకరాలు ప్రభుత్వ భూమి కాదా..? అంటూ ప్రశ్నించారు.. విఎన్ఆర్ విద్యా సంస్థలు ఆక్రమించుకున్న 01-36 ఎకరాల ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేయాలని వచ్చిన విఎన్ఆర్ దరఖాస్తును, మేడ్చల్ జిల్లా అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు గజానికి రూ.3 వేల చొప్పున చెల్లించి రెగ్యులరైజ్ చేయాలని సిసిఎల్ఏ కి రాయడంలో ఆంతర్యం..? విఎన్ఆర్ కాలేజ్ యాజమాన్యానికి వత్తాసు పలకడం కాదా..? గత మూడేళ్ళుగా ఏఎన్ఆర్ విద్యాసంస్థలు, ప్రభుత్వ భూమి ఆక్రమణపై పోరాడుతున్నప్పటికీ..! అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాప్రతినిధులు సహకారంతో చర్యలు తీసుకోకుండా అడ్డుకున్నారు.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వమైనా సర్వే చేసి ప్రభుత్వ భూమి గుర్తించి స్వాధీనం చేసుకొని విఎన్ఆర్ విద్య సంస్థలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 19:**


నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి సర్వే నెంబర్ 137, 138, 139లో విఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, విఎన్ఆర్ పాఠశాలకు చెందిన 38-11 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో చూపిస్తుండగా. ప్రస్తుతం మొత్తం సుమారు 50-00 ఎకరాలు ఎక్కడనుండి వచ్చిందని ఆకుల సతీష్ రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు.. సీలింగ్ ల్యాండ్ ఆక్రమించుకుని, అక్రమ నిర్మాణాలు చేపట్టారని 2015 లో సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమి 01-36 ఎకరాలు విఎన్ఆర్ విద్యాసంస్థలు ఆక్రమించుకున్నాయని, నోటీసులు ఇచ్చినప్పటికీ..! ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోలేదని ఆరోపించారు.. విఎన్ఆర్ ఆధీనంలో ఉన్న సంబంధిత ప్రభుత్వ భూమిని గుర్తించడానికి, తక్షణమే సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా నోటీసులు ఇచ్చిన 01-36 ఎకరాల భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని అన్నారు.. విఎన్ఆర్ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాచుపల్లి మండలాధికారులకి ఆధారాలతో సహా గురువారం ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు..



- మిగతా 3లో...

# విఎన్ఆర్ విద్యాసంస్థల ఆధీనంలో.. సీలింగ్ భూములు..






No.B/1316/2015

(NOTICE UNDER SECTION 7 OF ANDHRA PRADESH ACT III OF 1905)

To
Vignana Jyothi Institutions,
Sy. No. 186, Bachupally Village,
Quthbullapur Mandal


Whereas you are reported to be in un-authorized occupation of the land specified in the schedule below, which is the property of Government, You are hereby given notice that if you desire so, you may appear before the undersigned within [7] days from the date of receipt of this notice to show cause either in person or in writing, why you should not in addition to the full assessment on the land under section [3] [1] of the Act to the date prescribed by the or under section 3 [ii] of the act be charged a penalty for such occupation under section 5 of Act III of 1905 and or to be subjected to eviction from the land and forfeiture of the crops products, building constructions and things deposited there on under section 6 of the said Act.

**SCHEDULE**

| Sl. No. | Village | Sy. No. & Sub-Division | Description of land | Entire Extent Ac-gts., | Occupied extent | Nature of encroachment |
|---|---|---|---|---|---|---|
| 1 | Bachupally | 186 | Poramboke | 200-30 | 1-36 | By way of illegal occupation. |

Deputy Collector & Tahsildar
Quthbullapur Mandal, R.R. Dist.

Copy to the Village Revenue Officer, Bachupally Village to serve on the above institute and submit the served copy immediately.




## రెవెన్యూ ఎన్ఓసి లేకుండానే.. నిర్మాణ అనుమతులు:ఆకుల సతీష్..

సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ బాచుపల్లి గ్రామం,విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కాలేజ్ సర్వే నెంబర్ 137/2, 138/2, 139/2 కాగా..! విఎన్ఆర్ స్కూల్ 138/1, 139/1 రెవెన్యూ రికార్డుల ప్రకారం 36-00 ఎకరాల స్థలంలో విస్తరించి ఉండాలి..! కానీ దాదాపు 50-00 ఎకరాలు స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించడం, విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ అండ్ స్కూల్‌లో ప్రభుత్వ భూమి (సర్వే నెం.186- 01-36 ఎకరాలు) సిలింగ్ ల్యాండ్ ఆక్రమించినట్లు సతీష్ ఆరోపించారు.. (సర్వే నె.142, 143, 144)లో అనుమతులు లేని అక్రమ నిర్మాణంపై గతంలో పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.. విఎన్ఆర్ కాలేజ్ యాజమాన్యం ఆక్రమించుకున్న 01-36 సర్వే నెంబర్ 186లో భూమి యుఎల్‌సి (.no.LC/312/2016,date 22.06.2020) స్థలానికి హెచ్ఎండిఏ అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని సతీష్ అన్నారు.. పైగా గజం స్థలం లక్ష రూపాయలు విలువచేసి కాలేజ్ స్థలం రూ.3 వేల చొప్పున క్రమబద్ధీకరించమని, అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు సిసిఎల్ఏకి రాయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.. సర్వే నెం:186లో విఎన్ఆర్ కళాశాలలో 01-36 ప్రభుత్వ భూమిని..! యుఎల్‌సి కింద రెగ్యులరైజ్ కాకుండానే, రెవెన్యూ ఎన్ఓసి లేకుండానే హెచ్ఎండిఏ అధికారులు నిర్మాణ అనుమతులు ఫైల్ నెంబర్; (4390/P4/EC/PLG/HMDA/2021).. ఇవ్వడం దేనికి సంకేతం..?

విఎన్ఆర్ స్కూల్ ఆక్రమణలో ఉన్న సిలింగ్ ల్యాండ్‌ను, కన్వర్షన్ చేసుకోకుండా..! ఎల్ఆర్ఎస్ చెల్లించకుండా.. సరైన అనుమతులు పొందకుండా..! భవన నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారు..? సంబంధిత బిల్డింగ్‌కి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందారు..?, కనీసం మున్సిపల్ కార్పొరేషన్ కూడా చెల్లించాల్సింది పన్నులు శాస్త్రీయంగా చెల్లించడం లేదని..? కావున విఎన్ఆర్ స్కూల్ అండ్ కాలేజ్ ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు నిర్ధారణ కోసం ఏడి సర్వే చేసి, రికార్డులు పరిశీలించాలని భవన నిర్మాణ గ్రామపంచాయతీ, మున్సిపల్, హెచ్ఎండిఏ అనుమతులు అండ్ కాలేజ్ స్కూల్ వారు చెల్లిస్తున్న పన్నులు పరిశీలించి పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, మాధవరావు, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

### అమరులపై చరిత్ర నిర్లక్ష్య ధోరణి కనబరుస్తోంది..

# బుక్ ఫెయిర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పుస్తక పఠనం మరుగున పడుతున్న సమయంలో బుక్ ఫెయిర్ వచ్చిందని, భవిష్యత్ కు అదే దిక్సూచి అని అన్నారు.

ఇటువంటి వాటికి ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ కు శాస్వత కార్యాలయం, ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సమాజం ప్రజాపోరాటలు చేసేలా ప్రోత్సహించిన కళాకారుల పేర్లు వేదికలకు పెట్టడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణలో గత పదే ళ్ళుగా కన్పించిన చరిత్ర అంతా అబద్ధమని అన్నారు.రోజూ కనీసం అరగంటైనా పుస్తకాలు చదవండి : మంత్రి జూపల్లి

– సమాజాన్ని చైతన్య చేసేది పుస్తకమేనని, సంస్కృతి ధ్వంసం కావడానికి కారణం పుస్తక పఠనం తగ్గిపోవడమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. – పుస్తక పఠనం వల్ల వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని, రోజుకు కనీసం అరగంటైనా పుస్తకాలు చదవండని యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

విద్యార్థులు అందరూ కచ్చితంగా పుస్తకాలు చదివేలా ప్రోత్సహిస్తాం : మంత్రిపొన్నం ప్రభాకర్

– రానున్న కాలంలో బుక్ ఫెయిర్ మరింత ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రోత్సహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జ్ఞానం అబిడ్స్ సెంటర్ లో దొరికేది కాదని, పుస్తకాలు చదివితే వస్తుందని అన్నారు.

# దుబారా కాదు.. సంక్షేమమే.. అసెంబ్లీలో లెక్కలతో సహా డిప్యూటీ సీఎం భట్టి వివరణ






హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో అప్పులపై అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య షార్ట్ డిస్కషన్ జరిగింది. అప్పులపై జరిగిన ఈ చర్చలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శలుప్రతివిమర్శలతో అసెంబ్లీలో కాక రేపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డబ్బులన్నీ దుబారాగా ఖర్చు చేస్తున్నారని బీఆర్ఎస్ విమర్శించింది. బీఆర్ఎస్ చేసిన ఈ విమర్శలకు కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. డబ్బులన్నీ దుబారా అని విమర్శిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే శ్వేతపత్రం విడుదల చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తుచేశారు.

అప్పులపై మాజీ మంత్రి అనేక ఆరోపణలు చేశారని, ఆర్బీఐ రిపోర్టును చూపిస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మీ స్కీంతో ఆర్టీసీని గాడిలో పెట్టామని, బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ పథకాలు అమలు చేస్తున్నామని భట్టి చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఏఏ సంక్షేమ పథకాలపై ఎంత ఖర్చు చేశారో ఆయన వివరించారు.

## రాష్ట్రంలో మొత్తం అప్పులు 6 లక్షల 71 వేల కోట్లు : డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క



**హైదరాబాద్ పెన్ పవర్:**అసెంబ్లీలో రాష్ట్ర అప్పులపై స్వల్పకాల చర్చ జరిగింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం అప్పుల వివరాలను వెల్లడించారు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క. రాష్ట్రంలో మొత్తం అప్పులు 6 లక్షల 71 వేల కోట్లు ఉన్నట్లుగా ఆయన వెల్లడించారు. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7 లక్షల 10 వేల కోట్లు ఉన్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చాక లక్ష కోట్ల అప్పులు చేశామని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎఫ్ఆర్ బిఎం నిబంధధనలకు లోబడి రూ.52 వేల కోట్ల అప్పు తెచ్చామని, అంతకు మించి అప్పు చేయలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులే రూ.41 వేల కోట్లు కట్టామని,


43 వేల కోట్ల అప్పులు తీర్చామని తెలిపారు. అదేవిధంగా రూ.26 కోట్ల మిత్తీలు కట్టామని తెలిపారు. బీఆర్ఎస్ పెట్టిన పెండింగ్ బిల్లులలో 12 వేల కోట్లు కట్టామని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు చెప్పడంలో ఆరితేరిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అప్పులు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడినపెడుతున్నామని తెలిపారు.

## హైదరాబాద్ అల్కాపురి కాలనీలో హైడ్రా దూకుడు : అపార్ట్ మెంట్లలోని షాపులు కూల్చివేత



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లోని మణికొండలో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు.స్థానిక అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో అనుమతి లేకుండా నిర్మించిన కమర్షియల్ షెట్టర్స్ ను తొలగించారు అధికారులు. రెసిడెన్షియల్ గా అనుమతులు తీసుకొని కమర్షియల్ గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చిన క్రమంలో గత వారం స్పాట్ విజిట్ చేసిన హైడ్రా కమీషనర్ రంగనాథన్ షట్టర్ల కూల్చివేతకు ఆదేశాలు జారీ చేశారు. కమీషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను తొలగించారు అధికారులు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది.గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం కొనసాగిస్తున్నామని.. మణికొండ మునిసిపాలిటీ కి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లిస్తున్నామని అన్నారు వ్యాపారస్తులు. రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ గా కన్వర్షన్ కూడా అయిందని.. ఓ బడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ దుమ్మెత్తి పోస్తున్న వ్యాపారులు. సదరు బడా వ్యక్తి వద్ద డబ్బులు డిమాండ్ చేసాడని... డబ్బులు ఇవ్వకపోతే అతని పలుకుబడి ఉపయోగించి అధికారులను ఒత్తిడి చేసాడని అంటున్నారు వ్యాపారస్తులు.తెల్లవారుజామున ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని.. హైడ్రా కమీషనర్ రంగనాథన్ కు ఇందులో ఉన్న ఇంట్రెస్ట్ ఏంటని ప్రశ్నిస్తున్నారు వ్యాపారస్తులు. డబ్బులు ఇవ్వకుంటే షాపులు కూల్చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వ్యాపారస్తులు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు వ్యాపారస్తులు.

# ఫార్ములా ఈ - కార్ రేసింగ్ కేసు.. కేటీఆర్‌ను A1గా చేర్చడంపై అసెంబ్లీలో హరీష్ రావు రియాక్షన్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ – కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్ పై కేసు నమోదవడం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ పై కేసు నమోదు చేసి ఏ1 గా చేర్చడంపై హరీష్ రావు స్పందించారు. అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఫార్ములా ఈ – కారు రేసింగ్ కేసుపై మాట్లాడారు. కేటీఆర్ పై కేసు పెట్టడాన్ని ఖండించారు. ప్రశ్నిస్తే దబాయిస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేసులు పెడుతున్నారని హరీష్ ఆరోపించారు.రాష్ట్రం కోసం పనిచేస్తే కేసులు పెడుతున్నారని అన్నారు. కేటీఆర్ పై అన్యాయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని అన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాలని స్పీకర్ కు లేఖ రాశారు.

ఫార్ములా ఈ కార్ రేసు పై అసెంబ్లీ చర్చ పెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో చర్చ పెట్టాలని సవాల్ విసిరారు.

**కేటీఆర్ పై నమోదైన కేసు వివరాలు:**

ఫార్ములా ఈ–కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ1గా కేటీఆర్ పేరును చేర్చింది. ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి పేరును ఏసీబీ చేర్చింది. 13(1)A, 13(2) పీసీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. 120%దీ% సెక్షన్ కింద కూడా కేసు నమోదైంది.

3 సెక్షన్లు నాన్ బెయిలబుల్ కేసులే కావడం గమనార్హం. 'ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్' యాక్ట్ కింద ఈ కేసులను ఏసీబీ నమోదు చేసింది. మాజీ మంత్రి కేటీఆర్ పై కేసు నమోదు కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది.

# ఎంతో చేశాం.. ఎన్నో చేశాం.. అయినా తప్పుడు వ్యక్తులుగా మారాం: మాల్యా, లలిత్ మోడీ X డిస్కషన్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఐపీఎల్ టోర్నీ సృష్టికర్త లలిత్ కుమార్ మోదీ తన ప్రియ మిత్రుడు విజయ్ మాల్యాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాడు. డిసెంబర్ 18న మాల్యా 69వ సంవత్సరంలోకి అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా.. లలిత్ కుమార్ మోదీ మాల్యాను ఉద్దేశించి.. " నా ప్రియ మిత్రుడు మాల్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు.. జీవితంలో ఆటుపోట్లు సర్వ సాధారణం.. వాటిని మనిద్దరం చూశాం. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న పరిస్థితి కూడా అలాంటిదే. తరలిపోయేదే. బిగ్.. బిగ్ హగ్" అని మాల్యాకు లలిత్ కుమార్ మోదీ బర్త్ డే విషెస్ చెప్పాడు.

విజయ్ మాల్యా కూడా తన ప్రియ మిత్రుడు తెలిపిన శుభాకాంక్షలపై స్పందించాడు. "థ్యాంక్యూ మై డియర్ ఫ్రెండ్.. మనిద్దరం దేశానికి ఎంతో సేవ చేశాం.. అయినా సరే మనం దేశ ప్రజల దృష్టిలో తప్పు చేసిన వాళ్లలా మిగిలిపోయాం.. మనకు అన్యాయం జరిగింది.." అని లలిత్ కుమార్ మోదీకి విజయ్ మాల్యా రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి పలకరింపులు, ఒకరినొకరు ఓదార్చుకున్న పోస్ట్ చూసిన నెటిజన్లు "ఇద్దరికి ఇద్దరు సరిపోయారు.. సిగ్గు లేదు.. మానం.. అభిమానం లేదు" అని మండిపడుతున్నారు.

బ్యాంకులను మోసం చేసి పరారీలో ఉన్న విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీల నుంచి రూ.17,750 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రికవరీ చేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రకటించిన సంగతి తెలిసిందే. మన దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులకు దాదాపు 10 వేల కోట్ల రూపాయిల అప్పుల ఎగ్గొట్టి లిక్కర్ కింగ్ విజయ్ మాల్యా విదేశాలకు పారిపోయాడు.

ఆర్థిక నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ లలిత్ కుమార్ మోదీ కూడా దేశం విడిచి వెళ్లిపోయి విదేశాల్లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఐపీఎల్‌కు ఛైర్మన్‌గా చేసిన లలిత్ మోదీ, రెండు ఐపీఎల్ జట్ల వేలానికి సంబంధించి ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనేది ఆరోపణ. 2010 ఐపీఎల్ సీజన్ తర్వాత ఐపీఎల్ నుంచి లలిత్ మోదీని బహిష్కరించారు.

# పాకిస్థాన్ కీలక సంస్థలపై అమెరికా ఆంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:**పాకిస్థాన్ ప్రభుత్వానికి అగ్రరాజ్యం అమెరికా షాకిచ్చింది. పాక్ ప్రభుత్వ రంగ సంస్థతో పాటు నాలుగు కీలక సంస్థలపై ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించింది. దీర్ఘ శ్రేణి క్షిపణి సాంకేతికత వ్యాప్తికి సహకరిస్తున్నాయని, సామూహిక జన హనన ఆయుధాల తయారీకి సాయపడుతున్నాయని ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్ (ఎన్ డీసీ) కూడా ఉంది. ఇది పాక్ బాలిస్టిక్ మిసైల్ కార్యక్రమానికి సహకరిస్తోందని ఆరోపించింది.ఇది సామూహిక జనహనన ఆయుధాలను వ్యాప్తి చేస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పాక్ నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్ సహా నాలుగు కంపెనీలపై ఆంక్షలు విధించినట్లు తెలిపింది. దీంతో పాటు కరాచీ కేంద్రంగా పనిచేస్తున్న అక్తర్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అఫిలియేట్స్ ఇంటర్నేషనల్, రాక్‌సైడ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి.




క్షిపణి ప్రయోగానికి వినియోగించే పరికరాలను ఎన్ డీసీ కొనుగోలు చేస్తోందని, షాహిన్ శ్రేణి క్షిపణుల తయారీలో చురుగ్గా పాల్గొందని అమెరికా వెల్లడించింది. ఈ పరికరాల తయారీకి అవసరమైన ముడిపదార్థాలను ఎన్ డీసీకి అక్తర్ అండ్ సన్స్ సంస్థ సరఫరా చేస్తోందని తెలిపింది.

ఎన్ డీసీ తరఫున మిసైల్ లో వినియోగించే పలు పరికరాలను అఫిలియేట్ ఇంటర్నేషనల్ కొనుగోలు చేస్తోందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూమిల్లర్ చెప్పారు. కాగా, తమ సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించడం దురదృష్టకరమని, పక్షపాతంతో కూడుకున్నవని పాక్ ప్రభుత్వం పేర్కొంది.

# ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు.. ఏసీబీ ఏ1గా పేర్కొన్న కేటీఆర్ స్పందన ఇది.. అసెంబ్లీ సాక్షిగా..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా–ఈ–కార్ రేస్ కేసులో తన పైన కేసు నమోదు కావడంపై మాజీ మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో స్పందించారు. ఇప్పుడే తమ సభ్యులు చెబుతున్నారని, తనపై ఏదో కేసు నమోదు చేశారని చెప్పారని కేటీఆర్ సభకు తెలిపారు. ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. నిజాలు ప్రజలకు తెలియజేయాలన్న చిత్తశుద్ధి ఉంటే ఫార్ములా ఈ–కార్ రేస్ అంశాన్ని సభలో చర్చకు పెట్టాలని స్పీకర్ ను కేటీఆర్ కోరారు. ఈ రేసులో జరిగిన అన్ని అంశాల పైన చర్చకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు.

ఇదిలా ఉండగా.. కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఖండించారు. రాష్ట్రం కోసం పనిచేస్తే కేసులు పెడుతున్నారని, కేటీఆర్ పై అన్యాయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్ములా–ఈ–కార్ రేస్ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఇమేజ్ పెంచడానికే ఈ కార్ రేస్ నిర్వహించామని మాజీ మంత్రి హరీష్ చెప్పుకొచ్చారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని కేటీఆర్ పై నాలుగు సెక్షన్ల కింద ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద 13(1)%ూ%, 13(2) పీసీ యాక్ట్ కింద కేటీఆర్ పై ఏసీబీ కేసులు నమోదు చేసింది. 409, 120%దీ% సెక్షన్ల కింద కూడా ఆయనపై కేసులు నమోదు కావడం గమనార్హం. 4 సెక్షన్లు నాన్ బెయిలబుల్ కేసులే కావడం గమనార్హం. ఏ1గా కేటీఆర్ పేరును చేర్చిన ఏసీబీ.. ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి పేరును ఫార్ములా–ఈ–కార్ రేస్ కేసులో చేర్చడం తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# రేవతి కుటుంబానికి అల్లు అర్జున్ ఫ్యామిలీ రూ. 25 లక్షలు ఇవ్వలేదు: బక్క జడ్సన్




**హైదరాబాద్ పెన్ పవర్:**'పుష్ప–2' ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4న హైదరాబాద్ లోని సంధ్యా థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన సంఘటన తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు 9 ఏళ్ల శ్రీతేజ్ ఆరోగ్యం క్రిటికల్ గా ఉంది. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని... రూ. 25 లక్షల సాయం అందిస్తామని అల్లు అర్జున్ చెప్పిన సంగతి తెలిసిందే. ఆ కుటుంబానికి అండగా ఉంటానని బన్నీ ప్రకటించారు. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షలు అందాయని కూడా చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ రెబల్ నేత బక్క జడ్సన్ స్పందిస్తూ... రేవతి కుటుంబానికి రూ. 25 లక్షల సాయం అందలేదని చెప్పారు. కేవలం రూ. 10 లక్షల సాయం మాత్రమే బాధితులకు అందిందని తెలిపారు. మరోవైపు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... శ్రీతేజ్ వైద్య ఖర్చులు కూడా తెలంగాణ ప్రభుత్వమే భరిస్తోందని చెప్పారు.

# మోహన్ బాబు పిటిషన్ పై తీర్పు సోమవారానికి వాయిదా



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ఓ టీవీ జర్నలిస్టుపై మైక్ తో దాడి చేయడం తెలిసిందే. ఆ జర్నలిస్టు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాలయ్యాడు. కాగా, ఈ ఘటనలో మోహన్ బాబుపై పహాడీ షరీఫ్ పీఎస్ లో హత్యాయత్నం కేసు నమోదు కాగా, ఆయన తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు హైకోర్టులో విచారణ పూర్తయింది. తీర్పును సోమవారానికి (ఈ నెల 23) వాయిదా వేశారు. ఇటీవల కొన్ని రోజుల పాటు మోహన్ బాబుకు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ కు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జల్ పల్లిలోని మోహన్ బాబు నివాసం వద్ద ఇరు వర్గాలు బౌన్సర్లను రంగంలోకి దింపడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.కవరేజికి వెళ్లిన టీవీ9 చానల్ జర్నలిస్టు రంజిత్ కుమార్ ను మోహన్ బాబు మైక్ తో కొట్టగా... అతడి తలభాగంలో చెవికి, కంటికి మధ్య డ్యామేజి జరిగినట్టు వైద్యపరీక్షల్లో వెల్లడైంది. మోహన్ బాబు... ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ జర్నలిస్టు వద్దకు వెళ్లి ఇప్పటికే క్షమాపణ కూడా చెప్పారు.

## ఆఫ్ఘనిస్థాన్‌లో ఒకే హైవేపై రెండు ప్రమాదాలు.. 52 మంది దుర్మరణం




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆఫ్ఘనిస్థాన్‌లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 52 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 76 మంది తీవ్రంగా గాయపడ్డారు. కాబూల్-కాందహార్ హైవేపై గత రాత్రి ప్రయాణికులతో వెళ్తున్న బస్సు.. ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఇదే హైవేపై మరో ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. ఈ రెండు ఘటనల్లో కలిపి మొత్తంగా 52 మంది మృతి చెందారు. గాయపడిన 76 మందిని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. మృతుల్లో చిన్నారులు, మహిళలు ఉన్నట్టు అధికారులు చెప్పారు. ఆఫ్ఘనిస్థాన్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్న కారణంగా అక్కడ ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ ప్రమాదాలకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## మొగులన్నా.. నీ పాట మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది: కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ తెలంగాణ జానపద కళాకారుడు బలగం మొగిలయ్య మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంతాపం తెలిపారు. మొగిలయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని అన్నారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని కితాబునిచ్చారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. ఆయన పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటిందని, మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపిందని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

# డాలర్‌తో పోలిస్తే దారుణంగా పతనమైన రూపాయి విలువ



**హైదరాబాద్ పెన్ పవర్:**రూపాయి మారకం విలువ నేడు దారుణంగా క్షీణించింది. డాలర్‌తో పోలిస్తే తొలిసారి 85 రూపాయలకు పడిపోయింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను 25 బీపీఎస్‌ను తగ్గించడం, 2025 నాటికి మరిన్ని తగ్గింపులు ఉండే అవకాశం ఉందన్న సంకేతాల నేపథ్యంలో రూపాయి విలువ క్షీణించింది. బలహీన మూలధన ప్రవాహాలకు తోడు ఇతర ఆర్థిక సవాళ్ల కారణంగా ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న కరెన్సీపై ఇది అదనపు భారాన్ని మోపింది.

డాలర్‌తో పోలిస్తే బుధవారం రూపాయి మారకం విలువ రూ. 84.9525కు పడిపోగా, గురువారం మరింత క్షీణించి రూ. 85.0650కు దిగజారింది. రెండు నెలల్లోనే రూపాయి మారకం విలువ రూ. 84 నుంచి 85కు పడిపోవడం గమనార్హం. అదే సమయంలో రూ. 83 నుంచి రూ. 84కు క్షీణించడానికి 14 నెలల సమయం పట్టింది. అంతకుముందు రూ. 82 నుంచి రూ. 83కు పతనం కావడానికి 10 నెలల సమయం పట్టగా, ఇప్పుడు కేవలం రెండు నెలల్లోనే రూ. 84 నుంచి రూ. 85కు పడిపోయింది. అయితే, భారత కరెన్సీ ఒక్కటే కాదు, ఇతర దేశాల కరెన్సీ కూడా భారీగా క్షీణించింది. ఆసియా దేశాల కరెన్సీ కూడా గురువారం భారీగా పతనమైంది. కొరియన్ వాన్, మలేసియా రింగిట్, ఇండోనేషియన్ రుపయా 0.8 శాతం నుంచి 1.2 శాతం క్షీణించింది.

# ఎస్‌బీఐ ఎండీగా తెలుగు వ్యక్తి రామమోహన్ రావు అమర

ప్రస్తుతం ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న రామమోహన్ రావు

మూడేళ్ల పాటు బ్యాంక్ ఎండీగా కొనసాగనున్న తెలుగోడు

సంస్థ ప్రస్తుత చైర్మన్ సీఎస్ శెట్టి కూడా తెలుగు వారే

రామమోహన్ రావుకు ఎస్‌బీఐతో 29 ఏళ్ల అనుబంధం




**హైదరాబాద్ పెన్ పవర్:**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మేనేజింగ్ డైరెక్టర్ పదవికి తెలుగు వ్యక్తి రామమోహన్ రావు అమరను నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన మూడేళ్ల పాటు బ్యాంక్ ఎండీగా కొనసాగనున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ అయింది. ఇక సంస్థ ప్రస్తుత చైర్మన్ సీఎస్ శెట్టి కూడా తెలుగు వారే కావడం గమనార్హం. ఆయన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో ఏర్పడిన ఖాళీని రామమోహన్ రావు భర్తీ చేయనున్నారు. కాగా, ఎస్‌బీఐ బోర్డుకు నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లు, ఒక చైర్మన్ నాయకత్వం వహిస్తారు. అమరా ఎంపికతో ఎస్‌బీఐ నాలుగో ఎండీ పోస్టు భర్తీ అయింది. ఇక ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ పదవికి తొమ్మిది మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసినట్లు ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇనిస్టిట్యూషన్స్ బ్యూరో (ఎఫ్ఎస్ఐబీ) వెల్లడించింది. చివరికి ఎండీ పదవికి రామమోహన్ రావును సిఫార్సు చేసింది. రామమోహన్ రావుకు ఎస్‌బీఐతో 29 ఏళ్ల అనుబంధం రామమోహన్ రావు అమర ఒక అనుభవజ్ఞుడైన బ్యాంకర్. ఆయనస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 29 ఏళ్ల అనుబంధాన్ని కలిగి ఉన్నారు. గతంలో ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ (ఎస్‌బీఐ కార్డ్) ఎండీ, సీఈఓగా పనిచేశారు. అమరా 1991లో ప్రొబేషనరీ ఆఫీసర్ (పీఓ)గా ఎస్‌బీఐలో బ్యాంకింగ్ కెరీర్‌ను ప్రారంభించారు. ఆయనకు ఇండియా, విదేశాలలో క్రెడిట్, రిస్క్ మరియు అంతర్జాతీయ బ్యాంకింగ్ రంగంలో అపారమైన అనుభవం, నైపుణ్యం ఉన్నాయి. రామమోహన్ రావు ఎస్‌బీఐకి సంబంధించి విదేశీ పోస్టింగ్‌లను కూడా నిర్వహించడం జరిగింది. మొదట సింగపూర్‌లో ఎస్‌బీఐ బ్రాంచీ సీఈఓగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తరువాత చికాగో బ్రాంచ్‌కి సీఈఓగా పనిచేశారు. అలాగే ఎస్‌బీఐ కాలిఫోర్నియా బ్రాంచి అధ్యక్షుడు, సీఈఓగా ఉన్నారు.

# సభలో హరీష్ రావు అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్..
# క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై షార్ట్ డిస్కషన్ జరుగుతున్న సందర్భంగా సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడటంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. 'యూజ్ లెస్ ఫెలో' అని హరీష్ అనడంతో ఒక్కసారిగా సభ్యులు అభ్యంతరం చెప్పారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కల్పించుకొని.. హరీష్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు లాంటి సీనియర్ ఇలా మాట్లాడటం క్షమించరాని నేరం అని మండి పడ్డారు. తమ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుంటే కడుపు మంటతో బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను దోచుకొని అప్పుల పాలు చేశారని, దొంగే దొంగ అన్నట్లు బీఆర్ఎస్ నేతల తీరు ఉందని విమర్శించారు. హరీష్ క్షమాపణ చెప్పాల్సిందేనని పట్టుబట్టారు.హరీష్ రావు తన వ్యాఖ్యలను ఉపసంహరిం చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. దీనికి హరీష్ స్పందిస్తూ.. సభలో ఎవరో సభ్యులు దొంగ.. దొంగ.. అని అనడం తను విన్నానని, వారు క్షమాపణ చెబితే తాను కూడా చెబుతానని అన్నారు. సభ్యులు అన్నది వినిపించలేదని, కానీ మైక్ లో మాట్లాడిన హరీష్ వ్యాఖ్యలు వినిపించాయని మంత్రి అన్నారు. ఇక స్పీకర్ కల్పించుకొని వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది..
# మార్చి 21 నుంచి ఎప్పటివరకంటే..




హైదరాబాద్ పెన్ పవర్:: తెలంగాణలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకూ టెన్త్ పరీక్షలు నిర్వహించాలని విద్యా శాఖ నిర్ణయించింది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపింది. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఇంగ్లీష్, మార్చి 26న మ్యాథ్స్, మార్చి 28న ఫిజిక్స్, మార్చి 29న బయోలజీ, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ ఎగ్జామ్ జరగనున్నాయి.

పదో తరగతి పరీక్షల విధానంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇంటర్నల్ మార్కుల విధానంతో పాటు గ్రేడింగ్ విధానానికి స్వస్తి చెప్పింది. ఇక నుంచి వంద మార్కులకూ పరీక్షలు నిర్వహించనున్నది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 2024%-%25 విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని ప్రకటించారు. రాష్ట్రంలో టెన్త్ క్లాసులో తెలుగు, హిందీ, ఇంగ్లిష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులుండగా, సైన్స్ లో మాత్రమే బయోలజీ, ఫిజిక్స్ రెండు వేర్వేరు పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే, ఇప్పటివరకూ ఒక్కో సబ్జెక్టుకు వంద మార్కులు ఉండగా, దాంట్లో 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తుండగా, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులు ఉండేవి.ఈ విధానాన్ని ప్రభుత్వం ఎత్తేసింది. ఇక నుంచి వంద మార్కులకూ రాత పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో 2014 నుంచి పరీక్షల్లో సీసీఈ విధానం అమలు చేస్తున్నారు. దీంతో మూడు నెలలు, ఆరు నెలలు, వార్షిక పరీక్షల విధానం తొలగించి, ఫార్మటీవ్ అసెస్మెంట్%-%ఎఫ్ఏ, సమ్మేటీవ్ అసెస్ మెంట్%-%ఎస్ఏ విధానం అమలు చేస్తున్నారు. దీనికి అనుగుణంగానే 2015 నుంచి టెన్త్ పరీక్షల్లో ఇంటర్నల్ మార్కుల విధానం అమల్లోకి తీసుకొచ్చారు. దీని ప్రకారం ఏటా జరిగే నాలుగు ఎఫ్ఏల్లో వచ్చే మార్కుల ఆధారంగా 20 ఇంటర్నల్ మార్కులను టీచర్లు కేటాయించేవారు. రాత పరీక్ష ద్వారా 80 మార్కులు ఉండేవి. అయితే, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇంటర్నల్ మార్కుల విధానానికి బ్రేక్ పడినట్లైంది.ప్రస్తుతం విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా గ్రేడింగ్ కేటాయిస్తున్నారు. ఒక సబ్జెక్టులో 90శాతానికి పైగా మార్కులు వస్తే ఏ1 గ్రేడ్ తో పాటు టెన్ జీపీఏ.. 81%-%90 మార్కులకు పైగా వస్తే ఏ2 గ్రేడ్.. 9 జీపీఏ, 71%-%80 మార్కులు వస్తే బీ 1 గ్రేడ్ తో పాటు 8 జీపీఏ... ఇలా పలు గ్రేడ్లను అలాట్ చేసే వారు. దీనివల్ల స్టూడెంట్లకు ఎన్ని మార్కులు వచ్చాయనేది తెలిసేది కాదు. అయితే, ఈ విద్యాసంవత్సరం నుంచి ఈ గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి.. తిరిగి మార్కుల విధానాన్నే అమలు చేయనున్నారు. ఇక నుంచి స్టూడెంట్లకు వచ్చిన మార్కులను నేరుగా ప్రకటించనున్నారు. క్వశ్చన్ పేపర్ విధానంతో పాటు ఆన్సర్ విధానంలోనూ ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకూ ఎగ్జామినేషన్ సెంటర్లలో ఒక్కో విద్యార్థికి ముందుగా నాలుగు పేజీల బుక్ లెట్ ఇచ్చి.. ఆ తర్వాత విద్యార్థికి అవసరమైనన్ని 4 పేజీల ఆన్సర్ షీట్లనూ అందించేవారు. దీనివల్ల స్టూడెంట్లు వాటిని జతచేయడంలో ఇబ్బందులతో పాటు కొన్ని సందర్భాల్లో ఆన్సర్ షీట్లు మిస్ అవుతున్న ఘటనలు సర్కారు పెద్దల దృష్టికి వచ్చాయి. దీంతో, ఈ నాలుగు పేజీల ఆన్సర్ షీట్ విధానానికి స్వస్తి చెప్పింది. ఇక నుంచి 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్లనూ అందించనున్నారు. ఇక అడిషనల్ పేపర్లు ఇవ్వరు. అయితే, సైన్స్ పేపర్లు రెండు ఉండటంతో ఒక్కో పేపర్కు 12 పేజీల ఆన్సర్ బుక్ లెట్ అందించనున్నారు.

## సింగర్ శృతి మృతదేహం తిమ్మాపూర్ కు తరలింపు

హైదరాబాద్ పెన్ పవర్:గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఫోక్ సింగర్ శృతి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి అయింది. శృతి స్వస్థలం నిజామాబాద్ జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి తరలించారు. బుధవారం నాడు పీర్లపల్లి గ్రామంలో ఉరి వేసుకుని ఫోక్ సింగర్ శృతి ఆత్మహత్య చేసుకుంది. ఇన్ స్టాగ్రామ్ లో పరిచయమైన క్యాబ్ డ్రైవర్ దయాకర్ ని ప్రేమించి 20 రోజుల క్రితం పెళ్లిచేసుకుంది. శ్రుతిని కట్నం కోసం అత్తింటివారే చంపారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. జగదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ లో దయాకర కుటుంబంపై ఫిర్యాదు చేసారు.

## అమిత్ షా పై ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

హైదరాబాద్ పెన్ పవర్:కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని, వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళు లర్పించారు. అనంతరం జాతీయ రహదారిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన పార్లమెంటులో అవగాహన లేని మనువాదుల మాటలు మాట్లాడిన అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో అమిత్ షా పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అహంకారపూరిత మాటలను పార్లమెంటులో అమిత్ షా మాట్లాడారని ఆరోపించారు. అంబేద్కర్ ..అంబేద్కర్... అంటూ ఆయన పేరు తీయడం ఓ పేషన్ అయిపోయిందని అదేవిధంగా దేవుని పేరు తెలిస్తే పుణ్యం వస్తుందని అని మనువాదు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశంతో ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే పదవులను అన్ని రాజకీయ పార్టీల నాయకులు అనుభవిస్తున్నారన్నారు. అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆయనను కేంద్ర హోం శాఖ మంత్రి పదవి నుండి తప్పించి దేశ దళిత సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, రాస భూమయ్య, బద్ది మురళీధర్ ,దుంపల రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, భూపెల్లి నగేష్ , గురువంతులు నారాయణ ,మాల సంఘ పట్టణ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, సామ ల వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్, శంకర్ రాజేందర్, మురళి, శేఖర్, సురేష్, లింగం, రామిండ్ల రాంబాబు ,మండలంలోని వివిధ గ్రామాల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## హలో మాల చలో అసెంబ్లీ

**మాల నాయకుల ముందస్తు అరెస్ట్**

హైదరాబాద్ పెన్ పవర్:హలో మాల చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్ళనున్న మాల సంఘ నాయకులను జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ, మండల నాయకులను కోరుట్ల పోలీసులు ముందస్తుగా గురువారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి వర్గీకరణను ముందుకు తీసుకు వస్తుందని ఆరోపించారు. పార్లమెంటులో ఆమోదం తెలిపితే వర్గీకరణ జరగదని రాష్ట్రాల తో ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎస్సీ వర్గీకరణ జరగదని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. బిజెపి ఓట్ల రాజకీయంతో ఎస్సీల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ కోకో ఛాంపియన్షిప్ కు ఎంపికైన కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ



**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల,జిల్లా ఆర్మ్డ్ రిజర్వుడు విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తుడి మల్లేశం ఆగస్టు 18 న జరిగిన తెలంగాణ పోలీస్ కోకో సెలక్షన్ విభాగంలో జగిత్యాల జిల్లా పోలీసు శాఖ తరఫున పాల్గొని పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆలిండియా కోకో పోలీస్ క్రీడాలకు ఎంపిక కావడం జరిగింది.తెలంగాణ పోలీస్ శాఖ నుండి కోకో విభాగంలో ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు ఎంపికైనందుకు మల్లేశం ను ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

## మందమర్రి మండలంలో పులి సంచారం..

**హైదరాబాద్ పెన్ పవర్:**మందమర్రి మండలంలో పులి సంచారం చేస్తుండటంతో మండల వాసులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల అందుగుల పేట గ్రామశివారులో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం చేల వద్దకు వెళ్లగా పులి గాండ్రింపులు విని రైతులు భయపడి ఇంటికి తిరిగి వచ్చినట్లు సమాచారం. బుధవారం పాత మంచిర్యాల సెక్షన్ పరిధిలోని సఫారీ రోడ్ మీద కెమెరాకు పులి చిత్రం ట్రాప్ అయిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

పులి పాదముద్రలు సేకరణ కూడా జరిగిందని, అది ఆడ పులిగా గుర్తించినట్లు తెలిపారు. కాగా పులి అందుగుల పేట నుండి పాత మంచిర్యాల సెక్షన్ పరిధిలోని బొక్కల గుట్ట, తిమ్మాపూర్, పాత మంచిర్యాల మీదగా ముల్కల్ల బీట్ ప్రాంతంలో సంచరిస్తుందని తెలిపారు. కావున ముల్కల్ల చుట్టుపక్కల ప్రజలు, మేకల కాపరులు, పశువుల కాపరులు అటు వైపు వెళ్లవద్దని, వ్యవసాయ క్షేత్రాల వద్ద ఎలాంటి కరెంట్ తీగలు అమర్చవద్దని హెచ్చరిస్తున్నారు.

## ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి అని షీ టీం ఇన్చార్జి మల్లన్న మరియు స్నేహలత అన్నారు గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో రామగిరి మండల్ బేగంపేట్ గ్రామం లోని జడ్పీహెచ్ఎస్హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, భరోసా టీమ్, హెడ్ మాస్టర్ ఎం. రాంకిషనరావు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# పారితోషికం విషయంలో ఎన్టీఆర్ ఎలా ఉండేవారంటే...!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్టీ రామారావుతో ఎంతోమంది నిర్మాతలు ఎన్నో సినిమాలు నిర్మించారు. వారిలో కైకాల సత్యనారాయణ తమ్ముడు నాగేశ్వరరావు ఒకరు. ఒక యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రామారావును గురించిన విషయాలను ఆయన ప్రస్తావించారు.

“రామారావుగారితో చేస్తున్న మా సినిమా ఫైనల్ షెడ్యూల్ కి వచ్చేసింది. ఆయనకి మిగతా బ్యాలెన్స్ ఇవ్వాల్సి ఉంది. ఎంత ఇవ్వమంటారు? అని అడిగాము. అప్పుడు రామారావుగారు... ప్రస్తుతం నేను ఒక సినిమాకి ఇంత తీసుకుంటున్నాను. ఈ ప్రాజెక్టు విషయంలో మీరు కంఫర్టబుల్ గా ఉంటే, అంతే ఇవ్వండి. ఒకవేళ అనుకున్న దానికంటే ఖర్చులు పెరిగిపోయాయని అనుకుంటే మీరు ఎంత తగ్గించి ఇచ్చినా ఫరవాలేదు అని అన్నారు. అప్పటికి ఆయన అడవిరాముడు, వేటగాడు, డ్రైవర్ రాముడు వంటి వరుస హిట్స్ తో ఉన్నారు.ఈ సినిమాల హిట్స్ తరువాత ఆయన ఒక 50 వేలు పెంచారు. అప్పుడు ఆయన తన నిర్మాతలందరినీ పిలిపించి, ‘మీకు ఇబ్బంది లేకపోతే ఒక 50వేలు పెంచుదామని అనుకుంటున్నాను’ అని అన్నారు... అది ఆయన గొప్పతనం. నిజానికి ఆ సమయంలో ఎంత పెంచినా ఇవ్వడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు. అలా ఆయన నిర్మాతల గురించి ఆలోచించేవారు. నిర్మాతకి ఎంతగా లాభాలు వస్తే, ఆయన అంతగా సంతోషించేవారు” అని చెప్పారు.

## వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సంక్రాంతి కంటే ముందు మహిళలకు వ్యాపార నైపుణ్యంపై 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించాలి
- మహిళా మార్ట్, మహిళ శక్తి అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం పెన్ పవర్:**వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా మార్ట్, ఇందిరా మహిళ శక్తి అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలతో సమన్వయం చేసుకుంటూ స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే సామాగ్రిలను అమ్మేందుకు మహిళా మార్ట్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని, స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు.

మహిళా మార్ట్ లో విక్రయించే సామాగ్రి నాణ్యతతో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వివిధ స్వశక్తి సంఘాల మహిళలు తయారు చేసే వస్తువులు విక్రయించే విధంగా మహిళా మార్ట్ తయారు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకంగా తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్రింద మండలాల్లో వ్యాపారాలు నిర్వహించే మహిళా సంఘాలకు వ్యాపార విస్తరణ, లాభార్జనపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్రాంతి కంటే ముందు మన జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా యూనిట్లు ఏర్పాటు చేసిన 300 మహిళలకు అకౌంటింగ్ , వ్యాపార నైపుణ్యాలపై రెండు రోజుల పాటు అవగాహన కల్పించాలని అన్నారు.మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచనా సరళి వచ్చే విధంగా వర్క్ షాప్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు.

వ్యాపారాలు చేసే సమయంలో ఎటువంటి అనుమతులు తీసుకోవాలి, పన్నులు ఎలా చెల్లించాలి మొదలు అంశాలు కూడా మహిళలకు వివరించాలని అన్నారు. తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు తెలియజేయాలని అన్నారు.

మండలాల్లో బాగా నడవని యూనిట్లను గుర్తించి వాటిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఇలాంటి అంశాలపై ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామ స్వభావం ఏంటి, ఎటువంటి సామాగ్రి కొంటారు వంటివి ఆలోచించి వ్యాపారం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు